అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలకు చెక్



ప్రశంస పత్రం అందజేస్తూ..



5కె రన్ ప్రారంభిస్తున్న వజ్రేష్‌యాదవ్

టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో సైబర్ క్రైమ్ అవేర్‌నెస్‌లో భాగంగా సిమ్‌లైన్ ఫిట్‌నెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 5కె, 3కె, 2కె రన్ ఫర్ ఫిట్‌నెస్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిందో అదేవిధంగా సైబర్ ఆర్థిక నేరాలు జరుగుతున్నాయన్నారు. ఎక్కువగా యువతీ యువకులే మోసపోతున్నారన్నారు. వాటి పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వ్యాయామం అలవాటు చేసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు ఆహార నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, సిమ్‌లైన్ ఫిట్‌నెస్ జిమ్ చైర్మన్ జయసింహగౌడ్, నాయకులు హరినాథ్‌గౌడ్, శ్రవణ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించండి



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్ ఎంపీపీ స్కూల్, దొడ్డి అల్వాల్ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో ఉచిత తాగునీటి కనెక్షన్, రేకుల షెడ్లు, ఆర్‌వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి నీటి కనెక్షన్ ఏర్పాటు చేస్తానని, మరిన్ని పనులు జరిగేలా కృషి చేస్తానన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రజిత, కాలనీవాసులు

ఉప్పల్: ఉప్పల్ డివిజన్ శేషసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్థానికుల నుంచి స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. వైద్య శిబిరాలు పేదలకు వరమని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు మోహన్‌రెడ్డి, నరసయ్య, భీమా నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, విప్లవ్‌రెడ్డి, ప్రశాంత్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు బానిస కావొద్దు

మల్లాపూర్: ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటీ డ్రగ్స్ సోల్జర్స్, నాచారం పోలీసులు సూచించారు. మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో మాదకద్రవ్యాలపై నాచారం పోలీసులు, యాంటీ డ్రగ్ సోల్జర్స్, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాచారం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌రాజు, యాంటీ డ్రగ్ సోల్జర్స్ మోహన్ పాటిల్, ముక్కంటి, శ్రీశైలం మరాఠి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

అల్వాల్: నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ సాయికృష్ణ ఎన్‌క్లేవ్‌లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. కాలనీలో ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, సరైన రోడ్డు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులకు ఫోన్ చేసి కాలనీలో పర్యటించి అవసరమైన పనులకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డోకూరి మధుసూదన్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మురళీ, విజయ్‌ప్రకాష్, అశ్విన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం చూపండి



గౌతంనగర్: ఇందిరానెహ్రూనగర్, వెంకటేశ్వరనగర్, జేఎల్ఎన్ఎస్‌నగర్‌లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ ఎండీ అశోక్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. త్వరలో సమస్య పరిష్కారానికి సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరానెహ్రూనగర్ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కనమల నాగరాజు, కాలనీవాసులు సిరిగిరి రాజు, అంతగాల్ల విక్కీబాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

కుషాయిగూడ: నిరుద్యోగ యువతి, యువకులకు టెక్ మహీంద్ర సహకారంతో క్యాడర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణతో పాటుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగు నెలల పాటు ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, కమ్యూనికేటివ్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ టైపింగ్, సాఫ్ట్ స్కిల్స్, ట్యాలీ, ఇంటర్వ్యూ స్కిల్స్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇంటర్, డిగ్రీ పాసై 18–27 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈసీఐఎల్‌లోని టెక్ మహీంద్ర ఫౌండేషన్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాల కోసం ఫోన్: 91000 56583.

బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని వినతి



రామంతాపూర్: డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్‌లో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌తో కలిసి హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కన్నన్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. దవాఖానా కోసం విశాలమైన వసతి, తాగునీటి సౌకర్యం మరుగుదొడ్లు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని వెంటనే దవాఖానా ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయాలని వినతిపత్రంలో కోరారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

రామంతాపూర్: జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని వసతి గృహంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామంతాపూర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నేతలు గౌతమి, మణికంఠ, అదిల్, వేణు, నరేష్, రామ్, అశోక్, పవన్ పాల్గొన్నారు.



మౌలిక వసతుల కల్పనే లక్ష్యం



ఎంఈఎస్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శాంతి

అల్వాల్: ఎంఈఎస్ కాలనీలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అవుట్‌లెట్ లేక ఇబ్బందిగా ఉందని, అంతర్గత రోడ్లు వేయాలని, పార్కులో ఇండోర్ షటిల్ కోర్టు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యమన్నారు. ప్రతి కాలనీలో సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఏఈ వరుణ్, కాలనీ అధ్యక్షుడు మధుకర్, వైస్ ప్రెసిడెంట్ కొండల్‌రెడ్డి, శివప్రసాద్ గుప్తా, నారాయణ, హరీష్, స్థానిక నాయకులు యాదగిరిగౌడ్, సాజిద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటితో ఓటీఎస్ స్కీం గడువు ముగింపు

కాప్రా: 2024–25 ఆర్థిక ఏడాది రేపటితో ముగియనుంది. దీంతో ఆస్తి పన్ను చెల్లింపుదారులు వడ్డీ చెల్లింపుపై 90శాతం మినహాయింపు అందించే వన్ టైమ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ తెలిపారు. ఇందుకు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటీఎస్ కేంద్రం ఈ నెల 30, 31న తెరిచే ఉంటుందన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

ట్రేడ్ మార్క్ దుర్వినియోగం చేస్తే చర్యలు

సాక్షి, సిటీబ్యూరో: దేశంలోని ప్రముఖ పాదరక్షల బ్రాండ్.. మెట్రో తమ రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్‌లను చట్టవిరుద్ధంగా ఉపయోగించడంపై కఠిన చర్యలను తీసుకోనుంది. ఈ విషయాన్ని బ్రాండ్ వైస్ ప్రెసిడెంట్ దీపా సూద్ తెలిపారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రభుత్వ అధికారులతో కలిసి నగరంలోని మెట్రో మిరాకిల్‌పై తాజాగా దాడులు నిర్వహించామని, ఈ దాడిలో మెట్రో ట్రేడ్ మార్క్‌లను కలిగి ఉన్న పలు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. మా ట్రేడ్‌మార్క్‌లను దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించే ఎలాంటి సంస్థ అయినా కఠినమైన చర్యలు కొనసాగించనున్నట్లు వివరించారు.








ప్రజాసేవలో రాజకీయం తగదు



చలివేంద్రం షెడ్డు తొలగించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: ప్రజాసేవలో రాజకీయం తగదని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ అన్నారు. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. ఈ ఘటనపై జగదీష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యం మల్కాజిగిరిలో పెరిగిపోయిందన్నారు. చలివేంద్రం తొలగింపుపై డిప్యూటీ కమిషనర్‌ను ప్రశ్నిస్తే ఇందిరాగాంధీ విగ్రహానికి అడ్డుగా ఉందని ఫిర్యాదు చేశారని తెలిపారన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసి వారం రోజులు గడిచినా జలమండలి అధికారులు నీటిని సరఫరా చేయలేదన్నారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తి కావడంతో శనివారం ప్రారంభిస్తానని ఎమ్మెల్యే చెప్పారని, ఇంతలోనే చలివేంద్రం తాత్కాలిక షెడ్డును తొలగించారన్నారు. చలివేంద్రం తొలగించిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకన్న, పరశురామిరెడ్డి, రావుల అంజయ్య పరిశీలించారు.

ఉగాది పంచాంగం ఆవిష్కరణ



రామంతాపూర్: హృదయ భారతి(స్వర్ణ పుష్పం) ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మక్కపాటి మంగళ ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని శనివారం రామంతాపూర్‌లో ప్రణవ ఆశ్రమం పీఠాధిపతి సత్యానంద స్వామి ప్రముఖ కవులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, చెన్నప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిథి, వారం, నక్షత్రం, కరణం, యోగం ఈ ఐదు భాగాల కలయికే పంచాంగం అన్నారు. అనంతరం ప్రముఖ జోతిష్యం వాసం పాండు పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో కవులు, బ్రహ్మచారి, కపర్తీశ్వర్, విశాలక్ష్మీ, శివ, గణేష్, ప్రభాకర్‌చారి, నారాయణ, దైవాదినం తదితరులు పాల్గొన్నారు.

జేజీఆర్‌లో ఉగాది వేడుకలు

బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో ఉగాది వేడుకలను శనివారం నిర్వహించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు యాజమాన్యం ఉగాది పచ్చడి తినిపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు మాట్లాడుతూ షడ్రుచుల మాదిరిగా జీవితం కష్టసుఖాలతో సంతోషంగా ఉండాలన్నారు.



ఉగాది పచ్చడి తాగుతున్న విద్యార్థులు

తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రకు స్వాగతం



యాత్రకు స్వాగతం పలుకుతున్న అల్వాల్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు

అల్వాల్: తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రకు శనివారం అల్వాల్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు అల్వాల్‌లో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, పెన్షన్లను అమలు చేయాలని చైతన్య బస్సు యాత్ర నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పట్లోళ్ల సురేందర్‌రెడ్డి, పుట్నాల కృష్ణ, శోభన్‌బాబు, డోలీ సుధీర్, సంతోష్, సతీష్, వెంకటేష్ యాదవ్, జామా, మహేందర్, సుకన్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



